ABN ఆంధ్రజ్యోతి

ఖాన్ గాలిబ్‌కు సాంస్కృతిక నివాళిగా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో మనోహరమైన గజల్ పద్యాలు, మంత్ర ముగ్ధులను చేసే కథక్ నృత్యంతో పాటు ఉర్దూ సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధి చెందిన వ్యక్తులతో కవిత్వం ఉంటుందని తెలిపారు. భయాన్ ఈ గాలిబ్ పేరుతో ఈ కార్యక్రమం మాదాపూర్ శిల్ప కళావేదికలో ఉంటుందని తెలిపారు.

# రమేష్ కార్తీక్ నాయక్‌కు యువ పురస్కారం




యువ పురస్కారం అందుకుంటున్న కార్తీక్ నాయక్

రవీంద్ర భారతి, జనవరి 13(ఆంధ్ర జ్యోతి): కేంద్రసాహిత్య అకాడమీ ప్రతియేటా అందజేసే యువ పురస్కారాన్ని 2024 సంవత్సరానికి గాను యువ రచయిత రమేష్ కార్తీక్ అందుకున్నారు. భువనేశ్వర్‌లోని ఉత్కల్ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన రమేష్ కార్తీక్ నాయక్ తన తొలి కథల సంపుటి ఢావ్లే-గోర్ బంజారాకు ఈ అవార్డు లభించింది. ఈ పురస్కారం అందుకున్న తొలి గిరిజన యువ రచయితగా రమేష్ నిలిచారు. హైదరాబాద్‌కు చెందిన రచయిత్రి వైశాలి హోంలెస్ అనే రచనకు అవార్డు అందుకున్నారు. సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.శ్రీనివాస్ పాల్గొన్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా రమేష్ కార్తీక్ నాయక్ మాట్లాడుతూ తన జాతికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు తెలిపారు.